ప్రజాశక్తి

శుక్రవారం 28 జులై 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల





మాట్లాడుతున్న టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్, హాజరైన జనం

పాలకుడే 420 అయితే..

సామాన్యులకు న్యాయం సాధ్యమా ?

- సైకో పాలనలో అన్నివర్గాల ప్రజల్లో భయాందోళనలు
- అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బిసి రక్షణ చట్టం
- ఒక్క బటన్ తో బిసిల శాశ్వత కులధృవీకరణ పత్రాలు
- రాష్ట్రం కోసం కులవృత్తులను ప్రోత్సహిస్తాం
- జయహో బిసి సదస్సులో నారా లోకేష్

5లో



బాపట్లలో చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

విదేశీ విద్యాదీవెన ద్వారా

పేదలకు ఉన్నత చదువులు

3లో

తప్పుడు ప్రచారం చేస్తే..

మట్టి కొట్టుకుపోతారు

- తనపై ఎవరూ దాడి చేయలేదు..
- మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల

3లో

సిఎంను కలిసిన బాలినేని

ఇళ్లస్థలాలకు నిధులివ్వాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో



సిఎం జగన్‌తో వైసిపి సీనియర్ నేత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం నాడు భేటీ అయ్యారు. తాడేపల్లిలో సిఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ ప్రత్యేక భేటీలో ఒంగోలు నగర పేదలకు ఇళ్ల స్థలాల విషమంపై చర్చించారు. ఎరజర్ల కొండ సమీపంలో కేటాయించిన భూమి కోర్టు వివాదంలో ఉన్నందున ప్రత్యామ్నాయంగా భూమిని సేకరించి పేదలకు పట్టాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వీటిపై సిఎంతో చర్చించారు. భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకూ రూ.30 కోట్లు చెల్లించారు. ఇంకా రూ.130 కోట్లు ఇవ్వాల్సి ఉన్నందున వాటిని విడుదల చేయాలని సిఎం జగన్‌ను కోరినట్లు 'బాలినేని' ప్రజాశక్తికి తెలిపారు. వచ్చే నెల మొదటి వారంలో పట్టాలు ఇచ్చే విషయం ఓ కొలిక్కి వస్తుందని బాలినేని వెల్లడించారు. నిధుల విషయంపై సిఎం జగన్ సానుకూలంగా స్పందించారన్నారు. జిల్లాలో లోకేష్ పర్యటన సాగుతున్న నేపథ్యంలో సిఎం జగన్‌తో బాలినేని భేటీ కావడంతో రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తికరమైన చర్చ సాగింది. అయితే సిఎంతో ఇళ్ల స్థలాల విషయం తప్ప ఇతర విషయాలేవీ చర్చకు రాలేదని బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు.


కొత్త రేషన్‌కార్డులెప్పుడో..?

- జిల్లాలో సుమారు 25 వేలకు పైగా దరఖాస్తులు
- మార్పులు, చేర్పులకు ఎదురుచూపులు
- అర్హులైన లబ్ధిదారులకు తప్పని ఇక్కట్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది జిల్లాలో రేషన్ కార్డుల(రైస్ కార్డుల) వ్యవహారం. రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోవడంతో జిల్లాలో రేషన్ బియ్యం రాక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా రేషన్ కార్డుల్లో ఇతర కుటుంబ సభ్యుల పేర్లను చేర్చకపోవడంతో తిప్పలు ఎదురవుతున్నాయి. ఒక వైపు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం, మరో వైపు పాత రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులు చేయకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు నిరాశకు గురవుతున్నారు. జిల్లాలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 1392 రేషన్ దుకాణాల ద్వారా ప్రతినెలా పేదలకు రేషన్ బియ్యం పంపిణీ జరుగుతోంది. జిల్లాలో మొత్తం 6,55,525 రేషన్ కార్డులున్నాయి.

రేషన్ కార్డులో పేర్లను సులభంగా తొలగిస్తున్నా అదే స్థాయిలో పేర్ల చేర్పును



చేపట్టకపోవడంతో పుట్టింటి నుంచి మెట్టింటికి వెళ్లిన కొత్త కోడళ్లకు రేషన్ కోటా దక్కని పరిస్థితి ఎదురవుతోంది. వివాహమై ఇంటిపేరు మారిన రేషన్ కార్డులో మాత్రం పేరు నమోదు కావడం లేదు. జిల్లాలో వేల మంది కొత్తకోడళ్ల పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకున్నా అధికారులు సరైన సమాచారం ఇవ్వలేని పరిస్థితి. ఈ విషయమై మూడేళ్లుగా దరఖాస్తులు పేరుకుపోయాయని తెలుస్తోంది. పేర్ల తొలగింపు ప్రక్రియ మాత్రం నిరంతరంగా కొనసాగుతోంది. పేరు నమోదుకు ఆన్‌లైన్‌లో ఆప్షన్‌ను ప్రభుత్వం లాక్ చేయడంతో సమస్య ఏర్పడుతోంది.

పేరుకుపోతున్న దరఖాస్తులు..

పెళ్లి కాగానే కార్డుల నుంచి పేర్లు తొలగుతాయని కొందరు యువతులు స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకుంటున్నారు. వారి పేరుతో ఉన్న యూనిట్‌ను అధికారులు తొలగిస్తున్నారు. అత్తారింటి కార్డులో పేరు చేర్చే ఆప్షన్ లేకపోవడంతో కొందరు తొలగింపునకు అంగీకరించడం లేదు. సదరు కార్డులు అలాగే కొనసాగుతుండగా పలు గ్రామాల్లో పేర్లు తొలగించాలని తహసీల్దార్లకు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ మేరకు విచారణ చేసి తొలగిస్తున్నారు. మూడేళ్ల వ్యవధిలో రేషన్ కార్డులో ఒక్క పేరు కూడా చేర్చలేదని అధికారులు అంటున్నారు. మూడేళ్లలో పేరు నమోదుకు నిరీక్షిస్తున్న వారి సంఖ్య సుమారు 25 వేలకు పైచిలుకు ఉన్నట్లు తెలుస్తోంది. కొత్తగా పెళ్లి, వేరు కాపురం ఉంటున్న వారు కొత్తకార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులు సంఖ్య కూడా భారీగానే ఉంది.

తొలగింపులు సులువే..

ఐదేళ్లలో మరణించిన వారి పేర్లు ఇంకా కొనసాగుతుండటంతో యూనిట్ల సంఖ్య అలాగే ఉండటం వల్ల రేషన్ పక్కదారి పట్టే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని గ్రహించిన ప్రభుత్వం ఇటీవల ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. కొత్తగా పెళ్లి అయినవారు, మృతి చెందిన వారి వివరాలు 2లో

కొత్త రేషన్‌కార్డులెప్పుడో.?

(మొదటిపేజీ తరువాయి)

సేకరించి తొలగిస్తున్నారు. పెళ్లి అయిన వెంటనే పేరు తొలగింపునకు స్థానికంగా మీసేవలో దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత అధికారి విచారణ చేసి తహశీల్దారు లాగిన్‌కు పంపిస్తారు. పేరు తొలగించినట్లు తహసీల్దారు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం తీసుకొని డీఎస్ ఓ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. విచారణ చేసి పేరు చేరుస్తారు. దీనికి కమిషనరేట్ నుంచి ప్రత్యేక అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇది కూడా అత్తారింటికి ఉన్న కార్డులో మాత్రమే పేరు చేరుతుంది. కొత్తగా పెళ్లైన జంటకు మాత్రం కార్డు జారీ అయ్యే అవకాశం లేదు. ప్రభుత్వం ఆప్షన్ ఇస్తే పరిశీలించి నమోదు చేస్తామని సంబంధిత అధికారులు అంటున్నారు.

ప్రభుత్వానికి నివేదిస్తున్నాం

కె దాసు, తహశీల్దార్, పుల్లలచెరువు

రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులపై వచ్చిన దరఖాస్తుల వివరాలను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదిస్తున్నాం. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల వివరాలను పంపుతున్నాం. కొత్త కార్డులను మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చే మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

పొదిలి : పొదిలి, కొనకనమిట్ల మండలాల్లో తూనికలు, కొలతల శాఖ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా ఎంఆర్‌పి ధర కంటే అధికంగా అమ్ముతున్న రెండు దుకాణాలపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో పొదిలి, మార్కాపురం తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్లు మోసిస్, రియాజ్ అహ్మద్ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా కొండల్ రెడ్డి

కొండపి : రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా కొండపి గ్రామానికి చెందిన యాల్లావుల కొండల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీలో అందరిని కలుపుకొని ఇతర రెడ్డి సంఘాలతో సమన్వయమై క్రమశిక్షణతో ముందుకు వెళ్తానని తెలిపారు. రెడ్డి జాతి సమస్యల పట్ల అవగాహన పెంచుకొని రెడ్డి జాతి ఐక్యత కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

డ్వాక్రా మహిళల సమావేశం

కనిగిరి: డాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు సర్పంచి దమ్మువెంకటయ్య తెలిపారు. మండల పరిధిలోని ఏరువారిపల్లి గ్రామంలో డాక్రా మహిళలతో వెలుగు సిబ్బంది సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిసి సుబ్రమణ్యం వెలుగు పథకం అందిస్తున్న రుణాలు, రికవరీ, పథకాల గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎఎన్‌ఎం శ్రావణి,ఎంఎల్‌హెచ్‌పి రూత్‌మేరి, విఒఎలు తదితరులు పాల్గొన్నారు.

కామూరిని కలిసిన ఐవిరెడ్డి

ప్రజాశక్తి- కొమరోలు

వైసిపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి ఐవి.విరెడ్డి, వైసిపి నాయకుడు, మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐవి.రెడ్డిని కామూరి రమణారెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం నియోజకవర్గ పరిస్థితులు, వివిధ పార్టీల బలబలాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నల్లగుంట్ల ఎంపిటిసి చెన్నారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి ధ్రువపత్రములు పోయినవి

ప్రకాశం జిల్లా పొదిలి మండలం పోతవరం గ్రామానికి చెందిన కనకం వెంకట నరేంద్ర తండ్రి వెంకటరావుకు చెందిన 10వ తరగతి ధ్రువ పత్రములు ఇటీవల పొదిలి నుండి బస్‌లో విజయవాడకు వెళ్తున్న సందర్భముగా మార్గ మధ్యంలో పోయినవి. 2018-2019 విద్యా సంవత్స రంలో పొదిలి గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు చదువుకున్న నాకు చెందిన బేరింగ్ రోల్ నెంబర్ : 1916147816 గల ధ్రువ పత్రములు దొరికినవారు ఈక్రింది చిరునామాకు తెలియజేయ గలరు.

ఇట్లు

కనకం వెంకటనరేంద్ర, తండ్రి వెంకటరావు,
హౌస్ నెం :1-54, పోతవరం,
కంభాలపాడు పోస్ట్, పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా. సెల్ :9866838231

ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకాన్ని

రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ దుర్గా ప్రసాద్

ప్రజాశక్తి-దర్శి

ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన నాల్గవ విడత నిధులు గురువారం రైతుల ఖాతాలో జమచేశారు. అందులో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజస్థాన్‌లో నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఉష, శివ, టివిరెడ్డి, లీలాక్రిష్ణ, మానస, కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.**కొండపి :** ప్రధానమంత్రి కిసాన్ సన్ నిధి 14వ విడత నిధులను రైతుల ఖాతాల్లోకి జమ చేసినట్లు శింగరాయకొండ ఎడిఎ నిర్మలా కుమారి తెలిపారు. కొండపిలోని మన గ్రోమోర్ సెంటర్‌లో రైతులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి కిసాన్ సన్ నిధి 14వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని మన గ్రోమోర్ సెంటర్‌లో టివి ద్వారా లైవ్‌లో వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఒ డి.విజయకుమార్, గ్రోమోర్ మేనేజర్ ప్రసాద్, అకౌంటెంట్ పూర్ణచంద్రరావు, ఫీల్ మేనేజర్ ఏడుకొండలు, బొడ్డపాటి బ్రహ్మయ్య, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 663/2022

రామిరెడ్డి గంగిరెడ్డి ..వాది

వర్సస్

కామిరెడ్డి ఆంజనేయరెడ్డి ..ప్రతివాది

To

కామిరెడ్డి ఆంజనేయరెడ్డి, తండ్రి కాశిరెడ్డి,
వంగపాడు గ్రామము, బేస్తవారిపేట మండలము,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 18-08-2023వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు
తేదీ 27-07-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.ఎస్.నెం:256/2022

ఇండ్ల అంకమ్మ ...వాది

వర్సెస్

ప్రకాశం జిల్లా కలెక్టర్, ఒంగోలు, మరియు వగైరాలు ... ప్రతివాదులు

టు,(7వ ప్రతివాది),
తమ్మిశెట్టి లక్ష్మీ దేవమ్మ భర్త వెంకటేశ్వర్లు,
నివాసం : పొనుగోడు గ్రామం,
కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు దావాలో మీరు7వ ప్రతివాది అయి ఉన్నారు. వాది మీపై దావా దాఖలు చేసినందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు పలుమార్లు నోటీసులు పంపించినను మీరు ఉద్దేశ పూర్వకంగా వాటిని తీసుకోవడం లేదు. కనుక మీ హాజరు నిమిత్తం తేదీ:29-08-2023 నకు వాయిదా కలదు. కావున సదరు తేదీన ఉదయం గం 10:30 ని.లకు పై వారి కోర్టులో మీరు గాని మీ తరపు లాయర్ గారి ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానం చేయుదరని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ప్రదేశము : కనిగిరి
వాయిదా తేదీ: 29-08-2023
పొదిలి
తేది: 27-07-2023 **బొడిగారి వెంకటేశ్వర్లు,**
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి & కనిగిరి,
ప్రకాశం జిల్లా.
సెల్ :9985436688.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 22/2021

వాక లక్షుమయ్య ..వాది

వర్సస్

యన్నబత్తిన కోటయ్య ..ప్రతివాది

To

యన్నబత్తిన కోటయ్య తండ్రి నరసయ్య,
తానంచింత్తల గ్రామము, దర్శి మండలము,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 09-08-2023వ తేదీ వాయిదావున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు
తేదీ 27-07-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

ఘనంగా పీర్ల పండుగ

దర్శి : తాళ్ళూరు మండలం వెలుగువారిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని గంగపాలెం గ్రామంలో డాక్టర్ మైసూర బాలాజీ మరియు లాల్ ఆధ్వర్యంలో పీర్ల పండుగ జెండా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇన్‌ఛార్జి మద్దిశెట్టి రవీంద్ర, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, గ్రామ సర్పంచి బ్రహ్మారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రజానగరం సర్పంచి వలి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, విసిరెడ్డి, యలమందారెడ్డి, ఓబులురెడ్డి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి : ఎంపిపి

హనుమంతునిపాడు : మండల పరిధిలోని లింగం గుంట్ల సచి వాలయ ప్రాంగణంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు సార్డ్స్ సంస్థసహకారంతో ప్లాంట్ ఫర్ లైఫ్ అనే కార్యక్రమంలో భాగంగా 250 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి గాయం సావిత్రి మాట్లాడుతూ మొక్కల పెంపకం వలన మంచి వాతావరణం ఏర్పడు తుందన్నారు. వర్షం కూడా పడు తుందన్నారు. ప్రతి ప్రాణికి ఆరోగ్య వంతమైన ప్రాణవాయువు అందాలంటే ప్రతి ఒక్కరూ ఓ మొక్కను నాటాలన్నారు. విద్యార్థులు తమ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయకుండా ఓ మొక్కను నాటి దాన్ని సంరక్షించలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, ఎంపిటిసి బెంజిమెన్, సచివాలయల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, ఇఒపిఆర్‌డి షరీఫ్, పిఎస్.రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, చిన్నబాబు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

O.S.No. 260/2016

గైక్వాడ కృష్ణవేణి - వాది

వర్సెస్

గైక్వాడ రమణమ్మ, వగైరాలు - ప్రతివాదులు

టు,
D15. గైక్వాడ సురేఖ, తండ్రి **వేణుగోపాల రావు,**
D17. గైక్వాడ లక్ష్మీ ప్రసన్న, తండ్రి **వేణుగోపాల రావు,** 15 మరియు 17 వారల నివాసము, సి.ఎస్.పురం రోడ్డు, పామూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

అయ్యా,

పై నెంబరు దావాలో మీరు 15 మరియు 17 అను ప్రతివాదులై ఉన్నారు. పై నెంబరు దావాలో మీ వగైరాలపైన వాది దావా దాఖలు చేసియున్నది. సదరు దావా మీ నోటీసు నిమిత్తమై **తే18-08-2023ది** న వాయిదా వేయబడియున్నది. కనుక సదరు వాయిదా రోజు **ఉదయం 10:30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి పై దావా విషయమై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడును.

శ్రీ కె. రాజశేఖర్ రెడ్డి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
వాది తరపు అడ్వకేట్, కందుకూరు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన బాపట్ల జిల్లా, పర్చూరు మండలం, చిననందిపాడు గ్రామ కాపురస్తురాలు శ్రీమతి. ఆముదాలపల్లి, నాగేశ్వరమ్మ W/o వీరభోజయాచారి గారి సంజాయిషీ మేరకు ఈ దిగువ ప్రకటన జారీ చేయడమైనది. నాక్లయింటు తండ్రి గారైన శ్రీ. శనగపాటి వీరేశలింగం (late) గారి తాలూకు ఆస్థులపై అనగా బాపట్ల జిల్లా పర్చూరు మండలం, చిననందిపాడు గ్రామ పంచాయితీ ఏరియా ఇనగల్లు గ్రామ సర్వే నెంబరు 159/1లో AC:2-24 సెంట్లు, సర్వే నెంబరు 207 లో AC : 1-03 సెంట్లు, సర్వే నెంబరు- 171/6 లో 220-1/2 చ//గ// స్థలం, దానిలో డోరు నెంబరు 2-67 గల ఇల్లు పై బాగ పంపిణీ కొరకు వ్యాజ్యం దాఖలు చేయగా పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో AS NO. 5/2023 గా నిల్వలో ఉంది.

సదరు కేసులో ప్రతివాదులయిన శనగపాటి చంద్రశేఖరరావు వగైరాలు సదరు పై తెల్పిన ఆస్థులకు సంబంధించి విక్రయ ప్రతిపాదనలు చేయుచున్నాడని రూఢీగా తెలియవచ్చినది. సదరు ఆస్థులకు సంబంధించి శనగపాటి చంద్రశేఖరరావు గారికి ఎలాంటి పూర్తి హక్కులు లేవని, సదరు ఆస్థులకు సంబంధించి ఎవ్వరు ఎలాంటి లావాదేవీలు సదరు శనగపాటి చంద్రశేఖర్ రావు గారితో గానీ మరియు వారి కుమార్తెలు అయిన గుండిమెడ వెంకట నాగ దుర్గాదేవి, మంగళాపురపు వెంకట నాగలక్ష్మి ప్రసన్నకుమారి తో కానీ చేయవద్దని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు

బండారుపల్లి హేమంత్ కుమార్
అడ్వకేట్, చీరాల.

పబ్లిక్ నోటీస్

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP NO:111/2022

ఇన్

OS NO :334/2007

పొట్నూరి గోవిందరాజులు .....D.H.R

మరియు

స్టేట్ రిప్రజెంటెడ్ బై ప్రకాశం జిల్లా కలెక్టర్,ఒంగోలు మరియు ఇతరులు 7గురు ..... J.D.R's

పై డిక్రి అమలుపరచు ఎగ్జిక్యూషన్ పిటిషన్‌ను డి.హెచ్.ఆర్ పిటిషన్ లోని 5,6,మరియు 7,జెడిఆర్లు అక్రమముగా కట్టిన కట్టడములను తొలగించి తనదైన ఖాళీ స్థలమును తనకు OS 334/2007డిక్రి ప్రకారము గా ఇప్పించవలసిందిగా పై తెలిపిన ఇ.పీని దాఖలా చేసుకొని యున్నాడు సదర్ పిటిషన్ లోని ఐదవ జెడ్ఆర్ అయినా పొట్నూరి సూరిబాబు తండ్రి రామారావు శర్మ కాలేజీ వద్ద సంజయ్ గాంధీ కాలనీ నివాసము ఒంగోలు ప్రకాశం జిల్లా బుద్ధి పూర్వకముగా తప్పుడు సమాచారంతో శ్రీ కోర్టు వారి నోటీసులను తీసుకొనక కాలయాపన చేయుచున్న దరిమెలా డి.హెచ్.ఆర్ శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పబ్లికేషన్ నోటీసును వేయించడ మైనది.ముఖ్య విషయం పై కేసు శ్రీ కోర్టు వారి ఎదుట జె డి ఆర్ ఐదు అయినా పొట్నూరి సూరిబాబు హాజరు నిమిత్తం తేదీ 20-09-2023 న వాయిదా అయి యున్నది కావున సదరు జె డి 5 వ వారు ఆరోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా వకీల ద్వారా గాని హాజరై సంజాయిషీ చెప్పుకొనని ఎడల పై ఇపీని శ్రీకోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానం చేయుదురని ఇందుమూలంగా తెలియ జేయడమైనది

ఇట్లు

రాజారాం ముదివర్తి
ఎం.రాజ్యలక్ష్మి
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్స్
ఒంగోలు

ఎన్‌సిసి విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

హాజరయిన గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ చంద్రశేఖర్

ప్రజాశక్తి-చీరాల

సంపూర్ణ వ్యక్తిత్వంతో కూడిన సమాజాన్ని తయారు చేయడానికి ఎన్‌సిసి దోహదపడుతుందని గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్ఎం చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం చీరాల ఇంజినీరింగ్ కళాశాలలోని ఎన్‌సిసి యూనిట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి క్యాడెట్లు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బి సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కల్నల్ ఎస్ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎన్‌సిసిలో ఇంత ఉత్సాహంగా పాల్గొనడం హర్షణీయమన్నారు. బీ సర్టిఫికెట్లతోనే ఆపకుండా సి సర్టిఫికెట్ వచ్చేవరకు కొనసాగాలని సూచించారు. సి సర్టిఫికెట్ అనేది విద్యార్థులకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందన్నారు. సెలక్షన్ బోర్డు



ఎన్సిసి సర్టిఫికెట్లు అందిస్తున్న గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ చంద్రశేఖర్

(ఎస్ఎస్‌బి)లో అప్లై చేసుకుని ఆర్మీలో ఆఫీసర్లుగా ఉద్యోగాలు సంపాదించుకోవచ్చు అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ మాట్లాడుతూ బోర్డర్లో సైనికులు తమ ప్రాణాలకు తెగించి పోరాటాలు చేస్తూ దేశాన్ని కాపాడుతున్నారని కొనియాడారు. వారి త్యాగాల ఫలితంగానే మనందరం స్వేచ్ఛ, సంతోషాలతో ఎవరి వృత్తులు వారు చేసుకుంటున్నామని చెప్పారు. సైనికుల పోరాటాన్ని, దేశభక్తిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు తమ రంగంలో దేశ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి విద్యార్థులు నిర్వహించిన పరేడ్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో 23 ఆంధ్ర బెటాలియన్ యూనిట్ కమాండర్ సునీల్ గౌతం, సుబేదార్ మేజర్ సుదేష్ కుమార్, ఎన్‌సిసి అధికారి జి హరీష్, హెచ్ఓడీలు డాక్టర్ సౌజన్య, సూర్యనారాయణ, ప్రకాష్‌రాజ్, మణికంఠ, రత్నాకర్, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.



వర్షాలకు మునిగిన పొలాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

మునిగిన పొలాలను పరిశీలించిన సిపిఎం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా మునిగి దెబ్బతిన్న వరి నారుమళ్ల ను గురువారం సిపిఎం మండల కమిటీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు ఎకరాకు రెండు నుంచి మూడు వేలు వరకు ఖర్చు చేసి పోసిన నారుమడులు దెబ్బతిన్నాయని, అట్టి వారికి రైతులు పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన రైతులకు రాయితీపై విత్తనాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి బాగరాజు, పి అహరోను ఉన్నారు.

పనులలో నాణ్యత లేకుంటే ఉపేక్షించేది లేదు

ప్రజాశక్తి-పర్చూరు

అభివృద్ధి పనుల్లో నాణ్యత పూర్తి స్థాయిలో ఉండేలా పర్యవేక్షించాలని ఆర్అండ్‌బి నాణ్యతా విభాగం చీఫ్ ఇంజనీరు రమేష్‌బాబు ఆదేశించారు. పర్చూరు–ఇంకొల్లు రహదారి పనులను ఆయన పరిశీలించారు. రహదారి అభివృద్ధికి రూ.22 కోట్లు కేటాయించి 3 సంవత్సరాలు పూర్తయినా ఎందుకు పూర్తి కాలేదని రమేష్‌బాబు ప్రశ్నించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పర్చూరు మండలంలోని నూతలపాడు వద్ద నిర్మించిన వంతెనను ఆయన పరిశీలించారు. పర్చూరు–ఇంకొల్లు మధ్య నిర్మించిన 15 కల్వర్టులు, వంతెనలు, ఇంకొల్లులో నిర్మించిన సిమింటు రోడ్డు నాణ్యతను పరిశీలించారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని సూచించారు. పూసపాడు వద్ద పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న వంతెన వద్ద ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డులో గుంతలు పూడ్చాలని, ప్రధాన రహదారిలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట క్వాలిటీ కంట్రోల్ విభాగం ఎస్ఇ భాస్కర్‌రావు, బాపట్ల ఇఇ శ్రీనివాసరావు, ఇఇ ఎం శ్రీనివాసులు, చీరాల డిఇఇ ఎం నరశింహులు తదితరులు పాల్గొన్నారు.

టైగర్ నాగేశ్వరరావు చిత్ర నిర్మాణాన్ని నిలిపివేయాలి

ప్రజాశక్తి-బాపట్ల

టైగర్ నాగేశ్వరరావు స్టువర్టుపురం దొంగ చిత్రాన్ని నిలుపుదల చేయాలని టైగర్ ఎస్సీ ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టువర్టుపురంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు మాట్లాడుతూ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్ ఫిలిం సంస్థ టైగర్ నాగేశ్వరరావు సినిమా నిర్మాణాన్ని ఇటీవల ప్రారంభించిందన్నారు. ఈ సినిమా తీయటానికి ముందుగా గ్రామ ప్రజలను సంప్రదించకుండా, గ్రామ ప్రజల అనుమతి తీసుకోకుండా సినిమా నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సినిమా దర్శకుడు వంశీకృష్ణ, నిర్మాత అభిషేక్ అగర్వాల్ స్టువర్టుపురంలో గతించిపోయిన నేర జీవితాలను తవ్వి వాళ్ల సొంత ప్రయోజనాల కోసం సొమ్ము చేసుకోవడానికి ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నేరస్తులుగా ముద్రపడ్డ టైగర్ నాగేశ్వరరావు జీవిత చరిత్ర ఆధారంగా సినిమా తీయటం మా గ్రామ ప్రజలకు ఇష్టం లేదని అన్నారు. టైగర్ నాగేశ్వరరావు సినిమా టీజర్‌లో దక్షిణ భారతదేశపు నేర రాజధానిగా స్టువర్టుపురం అని వ్యాఖ్యానించారన్నారు. టైగర్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి రాగాల చిన్న వెంకటేశ్వరరావు, పాకాల రాజేష్ కుమార్, కంపా కిరణ్, మొగిలి మధు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి

చెరువు మాన్యం భూమి వేలం

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడు మండలం లింగంగుంట గ్రామ పంచాయతీకి చెందిన చెరువు మాన్యం కౌలు బహిరంగ వేలం గురువారం నాడు నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ తూమాటి కళ్యాణి అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో జరిగిన వేలంపాటను ఒంగోలు డివిజనల్ పంచాయతీ అధికారి పి పద్మ, మద్దిపాడు ఈఓపిఆర్‌డి సిహెచ్‌వి సుబ్బారావు పర్యవేక్షించారు. చల్లా హరిబాబు అనే రైతు మూడు లక్షల ఎనభై వేల రూపాయల హెచ్చు మొత్తంతో వేలం పాటను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పి గురువర్ధని, షేక్ సాదిక్ వలి, తూమాటి జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీయాలి

ప్రజాశక్తి-పర్చూరు

శిక్షణలో తెలుసుకున్న విషయాలను తరగతి గదిలో అమలు పరచాలని పర్చూరు ఉప విద్యాశాఖాధికారి ఆర్ శ్రీనివాసులు సూచించారు. పర్చూరు వైఆర్ హైస్కూలు ఉన్నత పాఠశాలలో మండల పరిషత్, ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను ఆకట్టుకునే విధంగా విద్యను బోధిస్తే వారిలో దాగిఉన్న నైపుణ్యాన్ని ఎలా బయటకు తీయాలనే దానిపై ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. బోధనలో అనుసరించాల్సిన పద్ధతులపై రిసోర్స్ పర్సన్లు పురుషోత్తం, సుబ్బారావు అవగాహన కల్పించారు. ఎంఇఓ–2 పి వెంకట్రామయ్య, ప్రధానోపాధ్యాయులు ఈదర రాజశేఖర్, జి వసుంధరాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెచ్చులూడిన పశువైద్యశాల

ప్రజాశక్తి-కారంచేడు

బాపట్ల జిల్లా కారంచేడు గ్రామంలోని పశు వైద్యశాల గురువారం నాడు స్లాబ్ పెచ్చులూడి కింద పడ్డాయి. డాక్టర్ కుర్చీపై ఎక్కువగా పడ్డాయి. అదే సమయంలో వైద్యులు పశువులకు చికిత్స అందించడానికి ఆరుబయట ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. కొద్దిపాటి వర్షం పడినా కూడా పైనుంచి నీళ్లు లోపలకు వచ్చి మందులు వైద్యశాలకు సంబంధించిన వివిధ పరికరాలు



పెచ్చులూడి కుర్చీ మీద పడిన దృశ్యం

రికార్డులు తడిసిపోతున్నాయని సిబ్బంది చెబుతున్నారు. వ్యవసాయ ఆధారిత గ్రామంలో అది మండల కేంద్రంలో పశువైద్యశాల శిథిలావస్థలో ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ వైద్యశాలను తాత్కాలికంగా వేరేచోటకు మార్చి నూతన వైద్యశాల భవనాన్ని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

మద్యం బాటిళ్లు సీజ్

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న కారు నుంచి 335 మద్యం సీసాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా తెలిపారు. గురువారం పోలీసులకు అందిన సమాచారం మేరకు.. ఏపీ 39ఎస్ 7762 నెంబర్ గల కారును గుర్తించి దానిలో పాండిచ్చేరి రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న 331 క్వార్టర్, 4 ఫుల్ బాటిల్స్.. మొత్తం 335 మద్యం బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పక్కెల కుమార్‌బాబు, రాజేశ్వరిగా పోలీసులు గుర్తించారు. పోలీసుల నుంచి పక్కెల కుమార్ బాబు తప్పించుకొని పారిపోగా రాజేశ్వరిని టంగుటూరు పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





కల్లూరి రత్తయ్య మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో విద్యుత్ షాక్‌తో కల్లూరి రత్తయ్య(48) మృతి చెందారు. తన ఇంట్లో కరెంటు లేదని కరెంట్ స్తంభం వద్దకు వెళ్లి కర్రతో విద్యుత్ లైన్‌ను కొడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ రత్తయ్య మీద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రత్తయ్యకు భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. భార్య బాలమ్మ ఫిర్యాదు మేరకు దరిశి ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేశారు. రత్తయ్య మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.



ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతిచెందిన బాలుడు

నీటి కుంటలో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన దేవరాల తరుణ్ దంపతులు పొలంలో గేదెల మేతకు వెళ్తున్న సమయంలో కుమారుడు ఆదిత్య(5) వెంట తీసుకువెళ్లారు. భార్యాభర్తలు ఇరువురూ మేత పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో కుమారుడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ నీటి కుంటలో పడి మతి చెందాడు. కొంత సమయమైన తరువాత భార్యాభర్తలు కుమారుడు కనిపించకపోవడంతో వెతకసాగారు. ఆ ప్రాంతంలో నీటి కుంటలో కుమారుడు ఆదిత్య పడినట్లు గుర్తించి బాలుడుని బయటకు తీసి అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు. బాలుడు మృతి చెందడంతో బంధువులు రోదనలు మిన్నంటాయి.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-కొండపి

పేకాట శిబిరంపై దాడి చేసిన ఘటన కొండపి మండలంలోని జాళ్లపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ వైవి రమణయ్య మాట్లాడుతూ జాళ్లపాలెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.4,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.



వైద్యశాలలో బిడ్డ తల్లులకు పండ్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

ఏరియా వైద్యశాలలో నాణ్యమైన సేవలు

సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి

ప్రజాశక్తి-చీరాల

చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి అన్నారు. మాతా శిశు సంరక్షణకు అందరి కృషి అవసరమని ఆమె పేర్కొన్నారు. గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో మాతా శిశుసంరక్షణ కార్యక్రమంలో భాగంగా 32 మంది పిల్లలకు జుబ్బాలు, తల్లులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుభాషిణి మాట్లాడుతూ.. చీరాల ఏరియా ఆసుపత్రిలో నాణ్యమైన సేవలను అందిస్తున్నామని, ఎటువంటి అపోహలు చెందకుండా చికిత్స నిమిత్తం ధైర్యంగా ఆసుపత్రికి రావాలన్నారు. ఈ నెలలో 113 మంది మహిళల్లో 50 మందికి మాత్రమే అత్యవసరమైన శస్త్రచికిత్సలు చేశామని, మిగిలిన వారికి సాధారణ కాన్పు చేసినట్లు చెప్పారు. ప్రతి తల్లి తన బిడ్డకు అరు నెలలు క్రమం తప్పకుండా తల్లిపాలనే ఇవ్వాలని, అనంతరం పాలతోపాటు కొద్దికొద్దిగా ఆహారాన్ని పెట్టాలని తెలియజేశారు. రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఐ బాబురావు, ప్రతినిధులు మామిడాల శ్రీనివాసరావు, పోలుదాసు రామకృష్ణ, బి హేమంత కుమార్, డీవీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ జగన్నాథం పార్థసారథి

ముగిసిన జగనన్న సురక్ష

ప్రజాశక్తి-రేపల్లె

జగనన్న సురక్షా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆర్డీఓ జగన్నాథం పార్థసారధి తెలిపారు. పట్టణంలోని సీతారామ కళ్యాణ మండపంలో గురువారం సురక్షా ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించటం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ఆశయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన చేస్తున్నారని అన్నారు. వాలంటీర్ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి, పౌర సేవలను వారి ఇంటివద్దే అందించినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా నమోదు చేసుకుని అందించటం జరిగిందన్నారు. కుల, ఆదాయ, వివాహం, బర్త్, డెత్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లతో పాటు, కౌలు రైతుల కార్డులు, నూతన రైస్ కార్డులు చేర్పులు, తొలగింపులు, మొదలగు సేవలు అందించటం అభినందనీయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 50 వేల సర్టిఫికెట్లు ఇచ్చేవారని, జగనన్న సురక్ష ద్వారా ప్రతి రోజూ సుమారు 3.50 లక్షల సర్టిఫికెట్లు ప్రజలకు అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పౌరసేవలు దేశానికే ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, కమిషనర్ విజయ సారథి, వైస్ చైర్మన్లు విశ్వనాథ గుప్త, ప్రశాంత్ కుమార్, ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సత్వరమే సేవలు: కరణం



లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న కరణం వెంకటేష్, ఎమ్మెల్సీ పోతుల సునీత

ప్రజాశక్తి-చీరాల

జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సేవలు జరుగుతున్నాయని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. గురువారం మండలంలోని వాడరేవు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కరణం వెంకటేష్ హాజరై మాట్లాడారు. మండలంలోని వాడరేవు1, 2 సచివాలయం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. వాడరేవు 1,2 సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో వైసీపీ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్‌లను, ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందించాలన్న ముఖ్య ఉద్దేశమే జగనన్న సురక్ష కార్యక్రమం అన్నారు. సురక్ష కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పోతుల పాల్గొని జగనన్న సురక్షను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మరియు మండల వ్యవసాయ అధికారి ఐ సుమతి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ, గడ్డం శ్రీను, అక్కల శ్రీనివాసరెడ్డి, మచ్చా సువార్త, పిక్కి నారాయణ, ప్రేమ్‌చంద్, రామిరెడ్డి, జోగి బ్రహ్మానంద రెడ్డి, రాజా బాబు, కోటి వెంకట్రావు, చావలి వాసు, నాదెండ్ల కోటేశ్వరరావు, గుంటూరు వెంకట సుబ్బారావు, బుర్ల మురళి, ధనుంజయ, అంకాల రెడ్డి, అద్దంకి రెడ్డి, గవిని నారాయణ, దేవేంద్ర, సచివాలయం కన్వీనర్లు, జెఏసి మండల కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సంతమాగులూరు: దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి, పరిపాలనను పేద వానికి అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గం కన్వీనర్ బాచిన కృష్ణ చైతన్య తెలిపారు. గురువారం మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మూడో రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా చైతన్య గ్రామంలోని గడప గడపకూ వెళ్లి ఇప్పటివరకు ఆయా కుటుంబాలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నవరత్న పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పనితీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ, అర్హులైన ఏ ఒక్క కుటుంబం సంక్షేమానికి దూరం కాకూడదనే గొప్ప లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందించినట్లు తెలిపారు. వివక్షకు తావులేని పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి మళ్లీ ముఖ్యమంత్రి పీఠంపై నిలపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, సొసైటీ అధ్యక్షులు చింతా శ్రీధర్, నాయకులు ఆలూరి శ్రీనివాసరావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, విప్పల ముసలారెడ్డి, డి గాలెయ్య, మోదేపల్లి శ్రీనివాసరావు, పలువురు సర్పంచులు, ఎంపిటీసీలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



లోకేష్ పాదయాత్రకు రావాలంటూ, తూర్పు కొప్పెరపాడు గ్రామంలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న తెలుగు మహిళలు

'పాదయాత్ర'పై ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-పంగులూరు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి మహిళ కృషి చేయాలని, పంగులూరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గొట్టిపాటి వెంకట రత్నకుమారి కోరారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో, తెలుగు మహిళలు పాదయాత్ర ప్రచారాన్ని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ప్రతి మహిళకు బొట్టుపెట్టి పాదయాత్రకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ, పాదయాత్ర ఈ నెల 29వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్నందున, ఆ రోజు పంగులూరు మండలానికి చెందిన తెలుగు మహిళలంతా కార్యక్రమంలో పాల్గొనాలని, యువగళం పాదయాత్ర విజయవంతానికి తోడ్పాటు ఇవ్వాలని ఆమె కోరారు. తెలుగు మహిళలంతా లోకేష్ బాబుకు అండగా నిలవాలని, పాదయాత్రలో ప్రధాన భూమిక పోషించాలని ఆమె కోరారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని, మహిళలను వంచించే పరిపాలనను జగన్‌రెడ్డి చేస్తున్నాడని ఆమె విమర్శించారు. జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపితేనే రాష్ట్రంలో మహిళలకు న్యాయం జరుగుతుందని ఆమె వివరించారు. మహిళలంతా 29వ తేదీ కొరిశపాడు మండలం తిమ్మనపాలెం వద్దకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు కొర్రపాటి నాగమ్మ, రావూరి పార్వతి, జాగర్లమూడి ఆదిలక్ష్మి, ఎనికపాటి అన్నపూర్ణ, రావూరి కళ్యాణి, గొల్లపూడి యోగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



వినియోగదారులతో మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

సమస్యల పరిష్కారానికే విద్యుత్తు అదాలత్

జిల్లా సెషన్స్ జడ్జి విక్టర్ ఇమ్మానియేల్

ప్రజాశక్తి-చీరాల

విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించే వాటినే సత్వరమే పరిష్కరించేందుకే క్షేత్రస్థాయిలో అధికారులు విద్యుత్తు అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా సెషన్స్ జడ్జి విక్టర్ ఇమ్మానియేల్ పేర్కొన్నారు. ఏపీ మధ్య ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక- విజయవ వారి ఆధ్వర్యంలో చీరాల డివిజన్ విద్యుత్తు వినియోగదాల ఆదాలత్‌ను గురువారం చీరాల్లో నిర్వహించారు. పట్టణం లోని పాపరాజుతోటలో ఉన్న ఎస్ రంగనాయ కులు, బాపనమ్మ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇమ్మానియేల్ విచ్చేశారు. ఈ సందర్భంగా చీరాల డివిజన్ పరిధిలోని వినియోగదారుల నుంచి సమస్యలను తెలుసుకుని వాటిని అర్జీల రూపం లో అందుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్మానియేలుతో పాటు ఈఈ సూర్యప్రకాష్ తదితరులు మాట్లాడారు. విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్తు శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. వినియోగదారులు కూడా విద్యుత్తు శాఖ నియమాలు, నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సంకేతిక సభ్యులు కె వెంకటకృష్ణ, ఆర్థిక సభ్యులు ఎ రాందాస్, స్వతంత్ర సభ్యులు ఎ సునీత, డీఈ శ్రీనివాసరావు, ఏఈలు, విద్యుత్తు అధికారులు, సిబ్బంది చీరాల, వేటపాలెం, పర్చూరు సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు పాల్గొన్నారు.

కార్మికులకు కూలి రేట్లు పెంచాలి: సిఐటియు



కమిషనర్ రామచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-చీరాల

కూరగాయల మార్కెట్లో పనిచేస్తున్న ముఠా కార్మికుల కూలి రేట్లు పెంచి వారి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద చీరాల నెహ్రూ కూరగాయల మార్కెట్ ముఠావర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వసంతరావు మాట్లాడుతూ రోజు 12 గంటలు పని చేస్తున్నారని ఇచ్చే కూలి ఎనిమిది గంటలకు ఇస్తున్నారన్నారు. 3 సంవత్సరాలు పూర్తయినా కూడా కూలీల అగ్రిమెంటు విషయంలో యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. మార్కెట్లో రాత్రిపూట నిద్ర లేకుండా పనిచేసి చేసి చీరాల పట్నానికి కావలసిన కూరగాయలు అందిస్తూ శ్రమ చేస్తున్న కూలీలకు కూలి రేట్లు పెంచకపోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని కూలి రేట్ల పెంపుదలకు కృషి చేయాలని కోరారు. జూన్ 9వ తేదీ కూరగాయల మార్కెట్ వర్తక కమిషన్కు డిమాండ్స్ నోటీసు కూడా ఇచ్చినట్లు తెలిపారు. ఈ తరుణంలో వారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ చీరాల మార్కెట్ దగ్గర నుంచి ర్యాలీ నిర్వహించారు. చీరాల కమిషన్ ఆఫీస్ ముందు ధర్నా చేసి కమిషనర్ రామచంద్రారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. గడియార స్తంభం సెంటర్లో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు ఎన్ బాబురావు, పి కొండయ్య, మార్కెట్ ముఠా యూనియన్ అధ్యక్షుడు ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి-చీమకుర్తి

కారుమంచి మేజర్ కాలువ కట్టను పునర్మినించాలని, రామతీర్థం రిజర్వాయర్‌కు మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతూ ఈనెల 31న ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం తీర్మానించింది. స్థానిక పంగులూరికృష్ణయ్య భవనంలో రైతుసంఘం మండల అధ్యక్షులు బెజవాడశ్రీనివాసరావు అధ్యక్షత రైతు సంఘం మండల కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడివెంకటరావు మాట్లాడుతూ కారుమంచి కాలువ కట్ట మధుకాన్ గ్రానైట్ గనిలోకి జారిపోయినట్లు తెలిపారు. అయినప్పటికీ రెండేళ్ల రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోపోవడం దారుణమన్నారు.



మాట్లాడుతున్న పమిడి వెంకటరావు

తాత్కాలికంగా ప్రక్కన ఏర్పాటు చేసిన చిన్న కాలువలో 50 క్యూసెక్కుల నీరు నడపడానికే వీలు ఉందన్నారు. అందువల్ల రైతుల అవసరాలు తీరవన్నారు. ఈ కాలువ క్రింద 25 గ్రామాల పరిధిలో 25వేల ఎకరాలకు పైగా సాగవుతుందన్నారు. కాలువ పూర్తి సామర్థ్యం 130 క్యూసెక్కులు కాగా ,100 క్యూసెక్కులకు పైగా వదిలితేగాని చివరి భూములకు నీరు చేరదన్నారు. రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ కాలువ ఆనుకొని మధుకాన్ క్వారీ అక్రమ క్వారీయింగ్ చేయడం వల్లే కాలువ క్వారీలోకి జారీపోయినట్లు తెలిపారు. కాలువ తవ్వుతున్నా,కాలువ కట్టపై తారురోడ్డు వేసి భారీ వాహనాలు తిప్పుతున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఎన్ఎస్‌పి అధికారులు ముడుపులకు అలవాటుపడి సాగుదారులైన రైతులను మోసం చేస్తున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాలువ కట్టను నిర్మించి,రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, కుమ్మిత శ్రీనివాసులరెడ్డి,కె శ్రీనివాసులరెడ్డి,పి ఏడుకొండలు, మాదాల నరసింహారావు, కొల్లూరి అక్కయ్య, నల్లూరి కృష్ణయ్య, పమిడిసుబ్బారావు, పి.ఏడుకొండలు పాల్గొన్నారు.

పాలకుడే 420 అయితే సామాన్యులకు న్యాయం సాధ్యమా ?

- సైకోపాలనలో అన్నివర్గాల ప్రజల్లో భయాందోళనలు
- అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బీసీ రక్షణ చట్టం
- జయహో బీసీ సదస్సులో నారా లోకేష్



నారా లోకేష్‌ను ఇంటర్వ్యూ చేస్తున్న యాంకర్ ఉదయభాను

ప్రజాశక్తి - ఒంగోలు బ్యూరో

చట్టాలను అమలుచేసే పాలకుడే 420, ఆర్థిక నేరగాడైతే సామాన్యులకు ఎలా న్యాయం జరుగుతుందని టిడిపి యువనేత, యువగళం రథసారథి నారా లోకేష్ ప్రశ్నించారు. స్థానిక శివారు రవిప్రియ ఫంక్షన్ హాలు ఎదుట జయహో బీసీ సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సదస్సుకు నలుమూలల నుంచి బీసీలు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యాంకర్ ఉదయభాను సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎవరికి అన్యాయం జరిగినా గన్ కన్నా ముందొస్తానన్న జగన్ పాలనలో స్టేషన్ కెళ్లి కేసుపెట్టినా దిక్కులేని పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. . సైకో పాలనలో సమాజం మొత్తం భయాందోళనలతో బతుకుతుందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో బీసీల రక్షణ చట్టాన్ని అమల్లోకి తెస్తామన్నారు. అధికార మదంతో బీసీలను వేధించిన కామాంధులను రోడ్లపై వెంటాడి కటకటాల్లో పెడతామన్నారు. బీసీలకు దామాషా పద్ధతిన నిధులు కేటాయించి, కార్పొరేషన్లను బలోపేతం చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం రద్దుచేసిన ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి, బీసీలకు పనిముట్లు అందజేస్తామన్నారు. విదేశీవిద్య పథకంతో బీసీ బిడ్డలకు ఉన్నత విద్యాభ్యాసానికి అవకాశం కల్పిస్తామన్నారు. సెల్ ఫోన్‌లో ఒక్క బటన్‌తో బీసీలకు కులధవీకరణ పత్రాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

జయహోబీసీ సదస్సులో అడిగిన ప్రశ్నలు - యువనేత లోకేష్ సమాధానాలు

యాంకర్: జయహో బీసీ సభ ఎందుకు పెట్టారు?

లోకేష్: బీసీల పట్ల తమ చిత్తశుద్ధిని గతంలో అనేక కార్యక్రమాల ద్వారా చేసి చూపించాం. ఎన్‌టిఆర్ సిఎం అయ్యాక పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. బిసిలను మంత్రులు, ఎంపీలు, స్పీకర్లను చేశారు. ఎన్‌టిఆర్ 24 శాతం స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పిస్తే చంద్రబాబు నాయుడు 34శాతానికి పెంచారు. బీసీ సబ్ ప్లాన్ పెట్టి, నిధులు కేటాయించి కేవలం వారికే చంద్రబాబు ఖర్చు పెట్టారు. పాదయాత్రలో బీసీల సమస్యలను తెలుసుకుంటున్నాను. మరిన్ని సమస్యలు తెలుసు కునేందుకు జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం.

విజయగౌరి యాదవ్, నంద్యాల: టిడిపి పాలనలో బీసీ విద్యార్థులకు విదేశీవిద్య పథకాన్ని ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. మీరు అధికారంలోకి వస్తే విదేశీవిద్య పథకాన్ని తెస్తారా?

లోకేష్: బీసీలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన చరిత్ర మాదే. టిడిపి పాలనలో బడుగు, బలహీనవర్గాలను విదేశాలకు పంపాలని టిడిపి సంకల్పించింది. అందులో భాగంగానే చంద్రబాబు విదేశీవిద్య పథకాన్ని అమలు చేశారు. వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసి బడుగు, బలహీన వర్గాలకు ద్రోహం చేసింది. అధికారంలోకి వచ్చాక విదేశీవిద్య పథకాన్ని కొనసాగిస్తాం.

షేక్ అజిమున్, ఒంగోలు: మహిళలపై వైసీపీ ప్రభుత్వం అనేక అరాచకాలకు పాల్పడుతోంది. మహిళలకు ఎస్‌సి,ఎస్‌టి తరహా చట్టం తెస్తారా?

లోకేష్: వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారు. నాపై ఎస్సీ, ఎస్టీ, హత్యాయత్నం కేసులు పెట్టారు. బీసీ రక్షణ చట్టాన్ని అధికారంలోకి వచ్చిన మొదటి సంత్సరంలోనే తెస్తాం. న్యాయపోరాటానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించే అంశాన్ని ఈ చట్టంలో భాగంగా రూపొందిస్తాం.

హేమశ్రీ, అమర్నాథ్ గౌడ్ అక్క, రేపల్లె, బాపట్ల జిల్లా

ఏడాదిన్నర నుంచి వైసీపీ కార్యకర్తలు ఏడిపిస్తున్నారు. నా తమ్ముడు ప్రశ్నించినందుకు పెట్రోల్ పోసి తగులబెట్టేశారు. ఆత్మహత్య చేసుకున్నాడని సష్టించారు. టీడీపీ నాయకులు పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కష్టకాలంలో టిడిపి నాకు అండగా నిలచింది.

లోకేష్: వైసీపీ ప్రభుత్వంలో చట్టాలు అధికారపార్టీ చుట్టాల్లా మారాయి. దీంతో అక్కచెల్లెమ్మలకు అన్యాయం జరుగుతోంది. అక్కని ఏడిపిస్తే స్పందించిన తమ్ముడిని కిరాతకంగా చంపి ఆ కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది వైసీపీ ప్రభుత్వం. వైసీపీ సోషల్ మీడియాలో అమర్నాథ్ గౌడ్ ది ఆత్మహత్య అంటూ ఫేక్ పోస్టులు ప్రచారం చేస్తున్నారు. అమర్నాథ్ గౌడ్ విలవిల్లాడుతూ చనిపోతే కనీసం ముఖ్యమంత్రికి కనీసం కనికరం కలుగలేదు. వైసీపీ ప్రభుత్వం ఈ కేసులో కఠినంగా వ్యవహరించి ఉంటే మరో చెల్లెమ్మకు అన్యాయం జరగదు.

జయహో బీసీ సభలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్‌రావు, అద్దంకి, కొండపి, పర్చూరు ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డిబివి.స్వామి, ఏలూరి సాంబశివరావు, రేపల్లె ఎమ్మెల్యే అణగాని సత్యప్రసాద్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, ఇన్‌ఛార్జులు బీసీ. జనార్ధన్ రెడ్డి, నరేంద్ర వర్మ, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, బిఎన్.విజయ్‌కుమార్, ఎంఎం.కొండయ్య, గూడూరి ఎరిక్షన్ బాబు, మంత్రి శ్రీనివాసరావు, వైవి.సుబ్బారావు, కామేపల్లి శ్రీనివాసరావు, పోలవరపు సీతారామయ్య, కొఠారి నాగేశ్వరరావు, పాలపర్తి లక్ష్మీనారాయణ, మండవ లావణ్య, నిడమానూరి పావని, ఆరీఫా, బి.అరుణారెడ్డి పాల్గొన్నారు.

రజకులను రాజకీయంగా పైకి తెచ్చేది టిడిపినే : లోకేష్

రజకులను రాజకీయంగా పైకి తెచ్చేది టిడిపి అని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. జయహో బిసి సభలో సభికులు అడిగిన ప్రశ్నకు లోకేష్ ఈ విధంగా సమాధానమిచ్చారు. ఈ సందర్భ:గా రకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులకు చెరువులు, కుంటలపై హక్కులు కల్పించాలని కోరారు. నాయీ బ్రాహ్మణులకు బోర్డు మెంబర్‌గా కేటాయించారని, తమను కూడా దేవాలయ బోర్డులో మెంబర్ షిప్ కల్పించాలని కోరారు.

విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

విశ్వబ్రాహ్మనులకు జగన్ ఎమ్మెల్సీ ఇస్తానని ఇవ్వలేదని, టిడిపి అధికారంలోకి వచ్చాక తమకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని విశ్వబ్రాహణులు కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ రజకుల మాదిరే విశ్వబ్రాహ్మణులను జగన్ మోసం చేశాడని, టిడిపి వచ్చాక రాజకీయంగా విశ్వబ్రాహ్మణులను ప్రోత్సహిస్తామన్నారు.



మాట్లాడుతున్న బీసీ జనార్ధన్

పాదయాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-దర్శి

దర్శి నియోజకవర్గంలో ఈనెల 31 నుంచి ఆగష్టు 1 వరకూ యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు టిడిపి ఒంగోలు పార్లమెంట్ రీజనల్ కోఆర్డినేటరు, మాజీ ఎమ్మెల్సీ బీసీ జనార్ధన్‌రెడ్డి, పశ్చిమ సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. అద్దంకి రోడ్‌లోని శ్రీ శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపంలో టిడిపి దర్శి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్శి నియోగవర్గం లోని శంఖరాపురం వద్దకు ఈనెల 31న యువగళం పాదయాత్ర చేరుకుంటుందన్నారు. టిడిపి నాయకులు స్వాగతం పలకాలన్నారు. అదేరోజు పోలవరం, వేంపాడు గ్రామాల మధ్య బస ఉంటుందన్నారు. ఆగస్టు1న ముండ్లమూరులో బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, దర్శి నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మయ్య చౌదరి, నగరపంచాయతీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, టిడిపి అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీనివాసరావు, బొమ్మిరెడ్డి ఓబులురెడ్డి, నాగులపాటి శివకోటేశ్వరరావు, మిడతల నెమిలయ్య, దర్శి పట్టణ అధ్యక్షులు యాదగిరివాసు, మాజీ అధ్యక్షుడు దారం సుబ్బారావు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీకి రక్తదానం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తికి చెందిన భూలక్ష్మి అనే గర్భిణికి ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరమైంది. దీంతో ఆమె భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తం అందజేశారు. రైతుసంఘం మండల కార్యదర్శి క్రిష్టిపాటి చిన్నపురెడ్డి రక్తాన్ని ఇచ్చారు. ఈ సంధర్భంగా చిన్నపురెడ్డిని భూలక్ష్మి కుటుంబ సభ్యులు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దేవరాజ్ అభినందించారు.



ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

ఎంఇఒ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ ఎంఇఒ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ కష్టంగా ఉందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు, వేతనాలు పెంచాలన్నారు.కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వమే వంట గ్యాస్ సరఫరా చేయాలన్నారు. పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లిం చాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 31న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్నాలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వి.సుబ్బమ్మ, లక్ష్మి, దేవమ్మ, రాజమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జారుడు బల్లలుగా రహదారులు..

- రహదారులపై వర్షపు నీరు
- రాకపోకలకు ప్రజల ఇక్కట్లు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణ పరిధిలోని నాగులవరం రోడ్డులో జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో అక్కడ రహదారి జారుడు బల్లగా మారింది. దీంతో రాకపోకలు స్తంభించాయి. నాగులవరం రోడ్డులో జగనన్న కాలనీ నిర్మిస్తున్నారు. అదే ప్రాంతంలో 912 టిడ్కో గృహ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆ మార్గం కాలిబాట. ప్రభుత్వం రహదారి నిర్మించలేదు. మొన్నటి వర్షాలు లేకపోవడంతో పనులు చురుగ్గా సాగాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో అక్కడి కాలిబాట మార్గం కాస్తా జారుడు బల్లగా మారింది. చౌడు భూమి కావడంతో నీరు



మార్కాపురంలో జారుడు బల్లగా మారిన రహదారి

ఇంకడం లేదు. దీంతో కాలనీలోకి వాహనం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి రహదారి నిర్మిస్తే గృహ నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసుకుంటామని లబ్ధిదారులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు కోరుతున్నారు.



రహదారిపై చేరిన నీరు

రహదారులపై వర్షపు నీరు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండల పరిధిలోని హాజీపురం గ్రామంలో సిసిరోడ్లు నిర్మించారు. సైడ్ కాలువల నిర్మాణం చేపట్టలేదు. దీంతో వర్షం పడినప్పుడల్లా రహదార్లపై నీరు నిలబడుతోంది. ఫలితంగా రాకపోకలు సాగించేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి నీరు రోడ్డుపై నిలబడింది. మురుగునీటి నుంచి దుర్వాసన వెదజల్లుతోంది. మురుగునీరు దోమలకు నిలయంగా మారింది. ఫలితంగా రాత్రి సమయంలో కంటి మీద కునుకే ఉండటం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువలు నిర్మించి దోమల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

కొనకనమిట్లలో బురద మయంగా రహదారులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

గత మూడు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులకు గ్రామాల్లోని అంతర్గత రోడ్లు బురదయమంగా మారాయి. తలపిస్తున్నాయి. దీంతో రాకపోకలకు ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి సమయాలలో బురదలో



బురద మయంగా మారిన రహదారి

నడవాలంటే నరకమేనని కాలనీ వాసులు వాపోతున్నారు. కొనకొనక మిట్ల ఎస్సి కాలనీ రహదారుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. తయారయ్యాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారులపై వర్షపు నీరు నిలబడ కుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పాకలలో చినుకు పడితే చిత్తడే

ప్రజాశక్తి-శింగరాయకొండ

నాలుగు చినుకులు పడితే చాలు ఆ గ్రామం పరిస్థితి చిత్తడే. సముద్ర తీరం ప్రక్కనే ఉన్నప్పటికీ వర్షం పడితే మురుగునీరు రహదారులపైకి చేరుతుంది. రాకపోకలకు ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇది మండల పరిధిలోని పాకల గ్రామంలో నెలకొన్న దుస్థితి.

గత మూడు రోజులుగా కురుస్తున్న చిన్నపాటి వర్షానికి గ్రామంలోని రోడ్లు అన్ని చిత్తడిగా మారాయి. ఏ వీధిలో చూసినా రహదారులపై మురుగునీరు దర్శనమిస్తోంది. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు పడుతున్నారు. సిమెంట్ రోడ్లు నిర్మించినప్పటికీ సైడు కాలువలు నిర్మాణం చేపట్టలేదు. దీంతో వర్షం పడినప్పుడల్లా రహదారులపైకి



జారుడు బల్లగా మారిన రహదారి

నీరు చేరుతుంది. గ్రామపంచాయతీలో నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. గ్రామ సర్పంచి ఏడాది క్రితం మృతిచెందాడు. ఉప సర్పంచి సర్పంచిగా కొనసాగుతున్నారు. అందరూ అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తులైనప్పటికీ విభేదాల కారణంగా పంచాయతీ అభివద్ధిలో వెనుకబడిపోయింది. గడపగడపకూ మన ప్రభుత్వం ద్వారా రూ.40 లక్షల రూపాయలు వచ్చినప్పటికీ ఆ పనుల్లో ఎక్కువగా కాలువలకు పెట్టినప్పటికీ పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు.పనులు ప్రారంభించక పోతే నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితి ఉందని అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా పల్లెపాలెంలోని రోడ్లు కూడా చిన్నపాటి వర్షం పడితే చిత్తడిగా మారుతున్నాయి. అధికారులు స్పందించి రహదారులపై మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



తీరంలో ఎగసి పడుతున్న అలలు

తీరంలో గాలులు, అలల ఉధృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభా వంతో గత రెండు రోజులుగా వర్షం పడుతుంది. గురువారం వర్షం తగ్గింది. గాలులు విపరీతంగా వీస్తున్నాయి. దీంతో మత్స్యకారులు వేట నిలుపుదల చేశారు. వర్షాలకు సముద్రంలోకి కొత్తనీరు వస్తుండటంతో వేట పూర్తిస్థాయిలో సాగని పరిస్థితి ఉంది. గాలుల ఉధృతి నేపథ్యంలో మెరైన్ పోలీసులు సందర్శకులను తీరం వద్దకు అనుతించడం లేదు.



పొంగి పొర్లుతున్న రామన్న కత్తువ ప్రాజెక్టు

పొంగిపొర్లుతున్న 'రామన్న కతువ'

రాచర్ల : గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని వాగులు, వంకలు నిండాయి. నల్లమల్ల అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు రామన్న కతువకు వరద నీరు చేరడంతో పొంగి ప్రవహిస్తుంది. శ్రీనెమలిగుండ్ల రంగనాయక స్వామి వద్ద ఉన్న నెమలిగుండం కూడా పొంగి ప్రవహిస్తుంది. వరద నీరంతా గుండ్లకమ్మ వాగు ద్వారా కంభం చెరువులోకి చేరుతుంది.

కిలో పొగాకు అత్యధిక రూ. రూ.272

కొండపి : కొండపి వేలం కేంద్రంలో గురువారం కిలో పొగాకు అత్యధిక ధర కిలో రూ.272 పలికినట్లు వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు. పోలిరెడ్డి పాలెం, రామాయపాలెం, చౌటపాలెం, దాదానాయుడు పాలెం, దాసిరెడ్డిపాలెం, కొండపి గ్రామాలకు చెందిన రైతులు 921 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 877 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 44 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక రూ.272, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర కిలో రూ.253.67 పైసలు పలికింది.

మణిపూర్‌లో రాష్ట్రపతిపాలన విధించాలి

పొదిలి : మణిపూర్ బిజెపి ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా రగుతున్న మణిపూర్ మారణహోమాన్ని ఖండించలేని, మానవత్వం లేని, రాజకీయ మరుగుజ్జులు రాష్ట్ర వైసీపీ, టీడీపీ, జనసేన నేతలని దుయ్యబట్టారు. కేంద్రంలోని మోడీకి, బీజేపీకి భయపడుతున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ పార్టీ నాయకులు తక్షణం మణిపూర్ ఘటనలపై స్పందించాలన్నారు. లేదంటే అది తెలుగుజాతికే సిగ్గు అని తెలిపారు. మోడీపై ఇండియా కూటమి పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తామని అధికార వైసిపి నాయకులు విజయసాయిరెడ్డి, ప్రతిపక్ష టిడిపి నాయకులు మాట్లాడటం పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. మణిపూర్ మారణ హోంపై పెదవి విప్పని ప్రధాని మోడీ దేశ చరిత్రలో అత్యంత హేయమైన వ్యక్తిగా మిగిలిపోతారన్నారు. గిరిజన ఆడ బిడ్డలను వివస్త్రలను చేసి, ఊరేగించి, సామూహిక అత్యాచారాలు చేసిన స్పందించని గిరిజనుల ముద్దుబిడ్డ దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము తక్షణం స్పందించి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించి ప్రజలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

కలాం ఆశయ సాధనకు కృషి చేయాలి

కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక అమరావతి గ్రౌండ్‌లో కలాం చిత్రపటానికి టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం చూపిన మార్గం అనుసరణీయమన్నారు. ఆయన ఆశయ సాధన కు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాచమళ్ల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి,షేక్ ఫిరోజ్,షేక్ అహ్మద్, చింతలపూడి తిరుపాలు, తమ్మినేని వెంకటరెడ్డి పాల్గొన్నారు. **కంభం రూరల్ :** దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆదర్శనీయులు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అబ్దుల్ కలాం వర్ధంతినిర్వహించారు. ఈ సందర్భంగా కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మొఘల్



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

మహబూబ్ బేగ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, పి.సైమన్ విక్టర్, ఎంఇఒ బి.మాల్యాద్రి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, సయ్యద్ జాకీర్ హుస్సేన్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ పులి శ్రీనివాస ప్రసాద్, కోశాధికారి తన్నీరు బాలరంగ రావు, పార్శా శంకర్,సయ్యద్ మహబూబ్ బాషా, ఇల్లా చిన్న సోమయ్య, ఫిజికల్ డైరెక్టర్ ఎం.మురళీ కష్ణ, హెచ్ గూడెం సర్పంచి షేక్ మహబూబ్ పీరా, పేర్లి వెంకట గుండయ్య, దాదా, మాజీ సైనికోద్యోగులు జి. పాండు, అంకన్న, హరి, గిరి, శరత్ చంద్రా రెడ్డి, జూనియర్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతి
టిడిపితోనే సాధ్యం : ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

బీసీల అభ్యున్నతి టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమతుందని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. ఒంగోలు నిర్వహించిన జయహో బీసీ సమావేశానికి కనిగిరి నుంచి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఈ వాహనాలను ఉగ్ర నరసింహారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను రూపొందించి సమర్ధవంతంగా అమలు చేయగలిగేది ఒక్క చంద్రబాబునాయుడేనని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీసీ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కేసు నమోదు

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని గోగినేనివారిపాలెంకు చెందిన షేక్ మస్తాన్‌వలి (48) బుధవారం రాత్రి మృతి రోడ్డు ప్రమాదంలో చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. పోస్టుమార్టం అనంతరం మస్తాన్‌వలి మృతదేహాన్ని గురువారం స్వగ్రామానికి తీసుకొచ్చారు. రోడ్డుపై ఎలాంటి హెచ్చరికలు లేకుండా సిమెంట్ లారీని నిలపడం వల్లే తన భర్త ప్రమాదానికి గురై మృతిచెందినట్లు మృతుడి భార్య షేక్ పచ్చాబి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వైవి.రమణయ్య తెలిపారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళి

ప్రజాశక్తి-బాపట్ల

దేశ రక్షణ రంగ సార్వభౌమత్వానికి కృషి చేసిన వారిలో అగ్రగణ్యులు ఏపీజే అబ్దుల్ కలాం అని వెలుగు ఏపీఎం సురేష్ అన్నారు. కలాం 8వ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో విద్యా వనరుల కేంద్రం వద్ద కలం విగ్రహానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. సురేష్ మాట్లాడుతూ క్షిపణి శాస్త్రవేత్తగా దేశానికి విశేషమైన సేవలందించారు. పేపర్ బాయ్‌గా జీవితాన్ని ప్రారంభించి, రాష్ట్రపతిగా స్వయంకృషితో ఎదిగారు. నిజాయితీ, నిరాడంబరత, నిబద్ధత, నిస్వార్థ పరత్వం వంటి విలువలకు ప్రతిరూపం కలాం అన్నారు నేటి యువతకు ఆయన జీవితం ఆదర్శమన్నారు. ఆయన చూపిన బాటలో నడవడమే



మేదరమెట్లలో కలాంకు నివాళి అర్పిస్తున్న మైనారిటీలు



బాపట్లలో కలాం విగ్రహానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు, న్యాయవాదులు జడ్ బాషా, భాస్కరరావు, తాహెర్, లక్ష్మీ తమలపాకుల భాస్కరరావు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో కలాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ గోపాలం రఘుపతిరావు, అధ్యక్షులు శిఖరం ఫణి రాజశయన్, కార్యదర్శి యండమూరి ఉషారాణి, కోశాధికారి గణేసుల శివ రామకృష్ణ, గుండ్రెడ్డి సత్యనారా



లయన్స్ క్లబ్ నాయకుల నివాళి

యణ, సంగమేశ్వర శాస్త్రి, దండే యజ్ఞ నారాయణ పసుపులేటి శ్రీనివాసరావు, ఇక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మేదరమెట్ల: మేదరమెట్లలో గురువారం ముస్లిం మైనారిటీ సంఘం ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘన నివాళి అర్పించారు. ముస్లిం మైనారిటీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశ ప్రథమ పౌరునిగా భారతదేశానికి ఎనలేని సేవను అందించారని, భారతజాతి ఉన్నంతకాలం కలాం సేవలను గుర్తించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు, రసూల్ కరిముల్లా, దామవరపు ప్రసాద్, బాషా పాల్గొన్నారు.

మణిపూర్ మారణ హోమానికి బాధ్యులైన..

మోడీ, అమిత్ షా రాజీనామా చేయాలి

ప్రజాశక్తి-బాపట్ల

మణిపూర్‌లో 70 రోజులుగా నాగ కుకీ ఆదివాసీలపై జరుగుతున్న మారణ హోమానికి కారణమైన మోడీ, అమిత్‌షా నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే వారి పదవులకు రాజీనామా చేయాలని పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ డిమాండ్ చేశారు. గురువారం అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో బాపట్ల ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి ముప్పాల పల్లవి అధ్యక్షతన జరిగిన సదస్సులో పద్మ మాట్లాడుతూ మణిపూర్ మారణ హోమం వెనుక దాగిన మర్మం రిజర్వేషన్, మతం, మైనింగ్ వీటి నేపథ్యంలోనే మణిపూర్ అగ్నిగుండంగా మారిందన్నారు. మే 4న వందలాది మంది మైతేయి దుండగుల గుంపు ముగ్గురు కుకీ మహిళలను వివస్త్రలను చేసి నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేశారు. ఇది అత్యంత పాశవిక చర్య అన్నారు. ఈ ఘటన జరిగిన ఇన్ని రోజుల తర్వాత ఆరుగురిని అరెస్టు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేసి అక్కడ రాష్ట్రపతి పాలన విధించాలన్నారు. మణిపూర్ రాష్ట్రం తగలబడిపోతుంటే భారతదేశ ప్రథమ మహిళా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మౌనం వహించడం ఘోరమని అన్నారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు ఎన్ విష్ణు మాట్లాడుతూ మైతేయులు ఎక్కువగా మైదాన ప్రాంతాల్లో ఉండగా కుకీలు నాగాలు ఇతరులు గిరిజన ప్రాంతాల్లో ఉంటున్నారు వారిలో ఎక్కువమంది క్రిస్టియానిటీ ఆచరిస్తారు. దీంతో దోపిడీ కోసం నక్కి కూర్చున్న కార్పొరేట్లకు మతం తోడై మణిపూర్ మండిపోతోంది. పోలీసులు ఏమీ చేయలేకపోయారు. వారి వద్ద ఉన్న ఆయుధాలు కూడా మైతేయిల చేతిలోకి వెళ్లిపోయాయి. కుకీలు నాగాలు కనపడితే కాల్చివేయడం అత్యాచారాలు చేయడం జరిగాయి. వీటి వెనుక ఒకటి మతం, రెండవది కార్పొరేట్ల గనుల దోపిడీ స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఏఐకెఎంఎ జిల్లా కార్యదర్శి మేకల ప్రసాద్, న్యాయవాది భాస్కర్ గౌడ్, అంబేద్కర్ సేవా సంఘం గుదే రాజారావు, కొండ అన్నమ్మ, పి లక్ష్మి, ఎం సాహితి, ఎంపీ రంజాన్, బి లాజర్, విల్సన్, దేవా, ఈతేరు లక్ష్మి పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు

ప్రిన్సిపాల్ గిరికుమారి

ప్రజాశక్తి-రేపల్లె



విద్యార్థులు మంచి క్రమశిక్షణా నియమాలను అలవరుచుకున్నప్పుడే ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఈవిఎస్ గిరి కుమారి తెలిపారు. కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల విద్యాలయాల్లో అత్యున్నత ప్రమాణాలతో నిపుణులైన అధ్యాపక సిబ్బందివిద్య బోధన చేస్తారని చెప్పారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి అందుకు నాణ్యమైన విద్యతో పాటు ఉన్నతంగా రాణించేందుకు అవసరమైన సౌకర్యాలన్నీ గురుకుల విద్యాలయాల్లో మెండుగా ఉన్నాయన్నారు. విశాలమైన ప్రాంగణం, ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రత్యేక విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని ఇక్కడ చేరిన విద్యార్థినులకు జగనన్న కిట్లతో పాటు, అమ్మఒడి అందజేయటం జరుగుతుందన్నారు. ఉచిత హాస్టల్‌తో పాటు అన్ని సౌకర్యాలతో సువిశాల ప్రాంగణంలో వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెనులో కూడా ఎన్నో మార్పులు చేసిందని చెప్పారు. ఉదయం టిఫిన్ పాలు, మధ్యాహ్నం భోజనం, చిక్కీలు, ఫ్రూట్స్, రాగి జావ, సాయంత్రం బొబ్బర్లు, అలసందలు, శనగలు, మరమరాలతో ప్రత్యేక పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతి నుంచి ఇంటర్ మీడియెట్ వరకు క్లాసులు జరుగుతున్నట్లు చెప్పారు. బాలికల రక్షణ నేపథ్యంలో పేరెంట్స్ సండే రోజు, పిల్లల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందికి తప్పనిసరిగా ఐడి కార్డులు చూపించాలని కోరారు. అపజయానికి కుంగిపోకుండా, విజయానికి పొంగిపోకుండా ముందుకు సాగితే జీవితం సంతోషమయమవుతుందని అన్నారు. అబ్దుల్‌కలాం జీవిత చరిత్ర ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయమని, సాధారణ స్థాయి నుంచి శాస్త్రవేత్తగా ఉన్నత స్థాయిలో రాణించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు

కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి

ప్రజాశక్తి-కారంచేడు

బాపట్ల జిల్లా కారంచేడు గ్రామంలో ప్రముఖ ఎరువుల ఉత్పత్తి సంస్థ విజయవాడ పారాదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం కారంచేడు గ్రామంలో శ్రీ శ్రీనివాస ఏజెన్సీ సహకారంతో ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి రైతు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పారాదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ రీజనల్ హెడ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 8,650 ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు తమ సంస్థ ద్వారా ప్రారంభించినట్లు తెలిపారు. రైతు సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు ప్రవేశపెట్టి రైతులకు అండగా వుండే విధంగా ఈ పథకం అమలు లక్ష్యం అని అన్నారు. దేశవ్యాప్తంగా రైతులకు లాభం చేకూర్చే విధంగా పారాదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ సంస్థ లాభాపేక్ష లేకుండా తమ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎరువుల సబ్సిడీలలో దేశవ్యాప్తంగా ఒకే ఎరువు, ఒకే బ్రాండ్ భారత్ పేరుతో రైతులు శ్రమ లేకుండా తీసుకువచ్చు అని తెలిపారు. ఒకే దేశం ఒకే ఎరువు అనే నినాదంతో ఈ అవకాశం ఏర్పాటు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని సంస్థ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రఫీ అన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను మోడల్ ఫర్టిలైజర్ రిటైల్ షాప్‌గా సేవలు అందిస్తూ ఈ కేంద్రాలలో రైతుల కావలసిన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు ఒకే చోట లభ్యం అవుతాయని తెలిపారు. అదేవిధంగా కేంద్రం నుంచి రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి నిధి 14వ విడతగా 8.5 కోట్ల మంది రైతుల ఖాతాలకు రూ.2,000 చొప్పున రూ.17.500 కోట్లు ప్రధానమంత్రి రైతుల ఖాతాలకు జమ చేస్తున్నారని రఫీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధీర్‌బాబు, ఒంగోలు మార్కెటింగ్ ఆఫీసర్ పి ప్రభాకర్, శ్రీ శ్రీనివాస ఏజన్సీ యజమాని కొల్ల శ్రీరాములు, కొల్ల రాజేష్, బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ముప్పవ నెంకట రమణారావు, కారంచేడు మండల రైతులు పాల్గొన్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సురేష్

బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వేమూరు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన పాస్టర్ కొత్తపల్లి అబ్రహం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. పల్లెకోనకు చెందిన గ్రేస్ ఫౌండేషన్ అధినేత షాలేంరాజ్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు యాన్నం సురేష్ మృతుని కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పచ్చిగాళ్ల అనిల్, శ్రీను తదితరులు ఉన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించండి

ప్రజాశక్తి-బాపట్ల



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి అనే నినా దాలతో బాపట్ల జేమ్స్ హైస్కూల్ విద్యార్థులు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జేమ్స్ హైస్కూల్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే చెట్లు అంతరించిపోవడంతో ప్రకృతిలో అనేక పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయి. వీటి నివారణకు మొక్కలు నాటి పెంచడమే ఏకైక మార్గమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ర్యాలీలో హైస్కూల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మహిళా మార్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-చీరాల

నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాల నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందించేందుకు చీరాల మండలం వైఎస్ఆర్ కెపి ఆధ్వర్యంలో చేయూత మహిళ మార్ట్ ను ప్రారంభిస్తున్నామని వెలుగు ఏపీఎం సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, చీరాల నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ పాల్గొని మహిళా మార్ట్‌ను ప్రారంభిస్తారని నియోజకవర్గ ప్రజలు నాణ్యమైన సరుకులు కొనుగోలు చేసేందుకు మార్ట్‌ను ఉపయోగించవలసిందిగా కోరుతున్నామని అన్నారు.

పది, ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-బాపట్ల


ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి ఈ నెల 26 నుంచి ఆగస్టు 31 వరకు అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు గురువారం విలేకరులకు తెలిపారు. ఓపెన్ స్కూల్ ద్వారా నిర్వహించే పదో తరగతి, ఇంటర్ ప్రవేశాల కు అర్హత, ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రామారావు కోరారు. పదో తరగతిలో చేరేందుకు 14 ఏళ్ళు, ఇంటర్లో చేరేందుకు 15 ఏళ్ల వయసు నిండిన వారు అర్హులని చెప్పారు. ఈ ఏడాది నుంచి పాఠ్యపుస్తకాలు, పాస్ సర్టిఫికెట్లు నేరుగా విద్యార్థుల చిరునామాకు పంపుతామని తెలిపారు. ఏపిఓఎస్ఎస్ -జ్ఞాన ధార అనే ప్రత్యేక యూట్యూబ్ ఛానల్ ద్వారా విద్యార్థులకు సంబంధిత పాఠ్యాంశాలను వీడియోల ద్వారా నేర్చుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు విద్యార్థులు వారికి అందుబాటులో ఉన్న ఓపెన్ స్కూల్స్ స్టడీ సెంటర్స్‌ను సంప్రదించి తెలుసుకోవచ్చని తెలిపారు. సమావేశంలో ఎంఈఓ ప్రసాదరావు, జిల్లా కోఆర్డినేటర్ బి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-పెద్దారవీడు

సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు గడపగడపకూ వస్తున్నారని, పేదల అభ్యున్నతికి వైసిపి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. పెద్దారవీడు మండలంలోని గొబ్బూరు గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సిఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 17 రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. పేదలకు అందిస్తున్న ఆర్థిక సహాయానికి ప్రతిపక్షాలు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందడాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చేందుకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి స్థానికంగానే సమస్యలు పరిష్కరించడం సిఎం జగన్ దార్శనికతకు నిదర్శనమన్నారు. అందరికీ మంచి చేస్తున్న సీఎం వైఎస్.జగన్‌కు ప్రజలు అండగా నిలవాలని కోరారు. సమస్యలపై పలువురు అర్జీలు ఇవ్వగా తక్షణమే పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ పాలిరెడ్డి కష్టారెడ్డి, జడ్‌పిటిసి ఏరువా చలమారెడ్డి, సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణయాదవ్, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెన్న పెద్దపోలిరెడ్డి, డివిజనల్ అభివృద్ధి అధికారి సాయికుమార్, ఎంపిడిఓ నాసర్‌రెడ్డి, తహశీల్దార్ వెంకటక్రిష్టారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, ఎపిఒ సాంబశివయ్య, ఏపిఎం శ్రీనివాసులు, హౌసింగ్ ఎఇ శ్రావ్య, విద్యుత్ ఎఇ రమేష్, సర్పంచ్‌లు నాగరాజు, తోకల అవులయ్యయాదవ్, ఏర్వ వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు ఒద్దుల లక్ష్మిరెడ్డి, శౌరి నాగార్జునరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఆదిరెడ్డి, కందుల కాశిరెడ్డి పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

క్రాంతికుమార్‌కి కన్నీటి వీడ్కోలు

నివాళులర్పించిన సిపిఎం నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎపిఎస్ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రకాశం రీజియన్ అధ్యక్షులు బివి రావు, ఐద్వా ఒంగోలు పట్టణ అధ్యక్షురాలు గోవిందమ్మ కుమారుడు బత్తుల క్రాంతికుమార్ (వంశీ)కి బంధువులు, స్నేహితులు కన్నీటి వీడ్కోలు పలికారు. బెంగుళూరులో స్టాఫ్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్న బత్తుల క్రాంతికుమార్ ఇటీవల రహదారి ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన సంగతి తెలిసిందే. క్రాంతికుమార్‌కి భార్య, 3 నెలల కుమారుడు ఉన్నారు. బ్రెయిన్ డెడ్ కావటంతో తల్లి దండ్రులు అవయవ దానం చేశారు. ఒంగోలు జడ్పీ కాలనీలోని బివి రావు స్వగృహం చేరుకున్న క్రాంతి కుమార్ భౌతికకాయానికి ఎపిపిటిడి వివిధ యూనియన్ల నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. క్రాంతి కుమార్ భౌతిక కాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు కారసాల సుబ్బరావమ్మ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జాలా అంజయ్య, వై.సిద్దయ్య, జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎస్‌కె మాబు, ఎం.రమేష్, సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఎస్ డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అయ్యపరెడ్డి బివి.రావు, గోవిందమ్మలను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్‌లోని శ్మశాన వాటికలో క్రాంతి కుమార్‌కి అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

తప్పుడు ప్రచారం చేస్తే..

మట్టి కొట్టుకుపోతారు

- తనపై ఎవరూ దాడి చేయలేదు...- మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల

ప్రజాశక్తి-మార్కాపురం

తనపై తప్పుడు ప్రచారం చేస్తే... ఎవరైనా సరే మట్టి కొట్టుకు పోతారని మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ తీవ్ర మనస్తాపంతో మాట్లాడారు. తనపై ఓ వర్గం మీడియా (ప్రజాశక్తి కాదు) పనిగట్టుకుని తన ప్రతిష్టను దెబ్బతీసేలా, తనకూ.., కెపి కుటుంబం మధ్య చిచ్చు పెట్టేందుకు తప్పుడు రాతలు, తప్పుడు ప్రచారం చేసినట్లు ఆరోపించారు. ఓ దినపత్రికతో పాటు వాట్సప్ గ్రూపుల్లో జరిగిన తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ స్థానిక మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో గురువారం సాయంత్రం విలేకరుల సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ ఏర్పాటు చేశారు. ఎప్పుడో నెల ముందు తాము కేదార్‌నాథ్ యాత్రకు వెళ్లాలని టిక్కెట్లు బుక్ చేసుకోవడం జరిగిందన్నారు. యాత్ర ముగించుకుని ఇంటికి చేరుకునే సరికి పెద్ద దుమారం లేపడం తనను కలిచివేసిందన్నారు. వైసిపి కోసం కష్టపడిన వ్యక్తుల్లో తాను ఒకరినని చెప్పారు. కష్టపడిన వారికి ఫలితం దక్కుతుందనడానికి తానే ఉదాహరణ అన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తనకు మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్యవైశ్యులను కెపి కుటుంబానికి దూరం చేసే కుట్రలో భాగంగా ఈ ప్రచారం జరిగిందన్నారు. ఆర్య వైశ్యులు, బంధువులు, మార్కాపురం పట్టణ ప్రజలు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. కొందరు పనిగట్టుకుని ప్రచారం చేయడం బాధాకరమన్నారు. తనపై ఎవరూ దాడి చేయలేదన్నారు. చొక్కా చించలేదన్నారు. అసలు మాటల యుద్ధం కూడా జరగలేదన్నారు. తన ఛాంబర్‌లో ఈ గొడవంతా జరిగిందని, డబ్బులు ఇవ్వాలని బెదిరించారని చెప్పడం అసత్యమన్నారు. మున్సిపాలిటీ ప్రాంగణం అంతా సిసి కెమెరాలు ఉన్నాయని, వాటిని పరిశీలించినా ప్రచారం అవాస్తవమని తెలుస్తుందన్నారు. కెపి కుటుంబానికి తనకు ఎలాంటి విబేధాలు లేవని తేల్చి చెప్పారు.



మాట్లాడుతున్న చిర్లంచెర్ల

నేడు ప్రత్యేక గ్రీవెన్స్ డే: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శుక్రవారము ప్రత్యేక గ్రీవెన్స్ డేను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా జిల్లా కలెక్టరు ఈనెల 28వ తేదీ శుక్రవారం ఒంగోలు స్పందన సమావేశ మందిరంలో ప్రత్యేక గ్రీవెన్స్ డే జరపాలని నిర్ణయించామన్నారు. జిల్లా అధికారులందరూ ఉద్యోగుల "ప్రత్యేక గ్రీవెన్స్ డే" కార్యక్రమానికి హాజరు కావలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు.

నేడు 'ఏషియన్'లో ఉచిత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు



డాక్టర్ మానస

వరల్డ్ హెపటైటిస్ డే సందర్భంగా ఒంగోలులోని ఏషియన్ గ్యాస్ట్రో ఎంటరాలజీ హాస్పిటల్‌లో ఈ నెల 28న శుక్రవారం లివర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిం చనున్నట్లు గ్యాస్ట్రో వైద్యురాలు డాక్టర్ మానస మన్నె ఒక ప్రక టనలో తెలిపారు. హెపటైటిస్-బి, హెపటైటిస్-సి వ్యాధు లు ఉన్నవారికి ఉచితంగా స్క్రీనింగ్ చేస్తామన్నారు. హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఆ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఇవ్వబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.



ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

మణిపూర్ ఘటనలను వ్యతిరేకిస్తూ..

న్యాయవాదుల ర్యాలీ

ప్రజాశక్తి-అద్దంకి

మణిపూర్‌లో ఘటనలను నిరసిస్తూ గురువారం స్థానిక కోర్టు సముదాయాల నుంచి న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది పంచాగ్నుల ఉదయభాస్కర్ మాట్లాడుతూ మణిపూర్ ఘటనను ప్రజాస్వామ్యంలోని పౌరులంతా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. హింస చెలరేగడం, జాతులు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం ప్రజాశాంతికి భంగం కలిగించిన దృష్ట్యా వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మారణహోమాలను ఆపి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు. న్యాయవాది గోపాల్ మాట్లాడుతూ మనం మానవ సమాజంలో ఉన్నామా.. అడవులలో ఉన్నామా.. అని ప్రశ్నించారు. అక్కడ రాష్ట్ర బలగాలు ఏమయ్యాయన్నారు. దీన్ని పూర్తిగా న్యాయ వాదులు అంతా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరకొండ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కరి రామకృష్ణారావు, గహలక్ష్మి, వై.శ్రీనివాసరావు, ఎస్.కె.ఎం.రఫీ, నాగేశ్వరమ్మ, వై రమేష్ పాల్గొన్నారు.

● అమర్నాథ్ హంతకులను అరెస్టు చేయిస్తా..: లోకేష్



బాపట్ల జిల్లా, చెరుకుపల్లిలో దారుణహత్యకు గురైన బాలుడు అమర్నాథ్ హంతకులను టిడిపి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపు అరెస్టు చేయిస్తానని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చెప్పారు. అమర్నాథ్ సోదరి, తల్లి ఆవేదనను జయహో బీసీ సభలో ఆయన విన్నారు. దారుణమైన ఘటన జరిగినా సిఎం జగన్ ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

విదేశీ విద్యాదీవెన ద్వారా

పేదలకు ఉన్నత చదువులు

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విదేశీ విద్యాదీవెన పథకం ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అభ్యసించే అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద లబ్ధిదారులైన విద్యార్థులకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లిలోని రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానం ద్వారా ఆయన బటన్ నొక్కి గురువారం ప్రారంభించారు. ఈ మేరకు స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, దేవాంగ కార్పొరేషన్ ఛైర్మన్ బి.సురేంద్ర, బి.సి కమీషన్ సభ్యులు ఎ.మునెలయ్య చేతుల మీదుగా విద్యార్థులకు చెక్కు రూపంలో నగదును పంపిణీ చేశారు. పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం బాటలు వేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. విద్యార్థులు గొప్పగా ఎదిగి బహుళజాతి కంపెనీలలో సి.ఇ.ఓలుగా రాణించాలని, గొప్పనాయకులు కావాలని ఉద్దేశ్యంతో పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఏ.పి ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఈ పథకం ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని కలెక్టర్ రంజిత్‌బాషా చెప్పారు. జిల్లాలో 12 మంది విద్యార్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని విదేశాల్లో విద్యనభ్యసిస్తున్నారని వివరించారు. వారి కోసం రూ.1.33 కోట్ల నగదును విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి జె.రాజదెబోరా, బి.సి సంక్షేమ శాఖ అధికారి కల్పన పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

విద్యాభ్యాసానికి

పేదరికం అడ్డు కారాదు: కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రతిభ ఉన్నా విదేశాలలోని టాప్ యూనివర్సిటీలలో విద్యాభ్యాసం చేయడానికి పేదరికం అడ్డుకాకూడదన్న ఆశయంతో "జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ పథకంలో భాగంగా అర్హులైన విద్యార్థుల బ్యాంకు ఖాతాలలో నిధులు జమ చేస్తున్న సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిపి కలెక్టర్ పాల్గొన్నారు. అర్హులైన విద్యార్థులకు ఆర్థిక ప్రయోజనాన్ని కల్పిస్తున్న బ్యాంకు చెక్కును వారు అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలలో 21 మంది విద్యార్థులకు రూ.2,46,85,473 లు ఈ పథకంలో ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. ట్యూషన్ ఫీజు, ప్రయాణ ఖర్చులు, వీసా ఛార్జీలను కూడా ప్రభుత్వమే భరిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఖర్చులన్నీ కలిపి ఈ 21 మందికి రూ.4.05 కోట్ల మేరకు ప్రభుత్వం ప్రయోజనం కల్పిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపికను అత్యంత పారదర్శకంగా చేపడుతున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంబిబిఎస్, ఎంబిఏ, ఎంఎస్ కంప్యూటర్ ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ వంటి 21 రకాల కోర్సులను అభ్యసించే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి అండగా నిలుస్తున్నారని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.